ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2లో Global

https://epaper.eyyaltynews.com/

బుధవారం 11 -12-2024

జనరల్

1

# అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే..

## - కిషన్ రెడ్డి సంచలన ట్వీట్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:** అవినీతిలో బీఆర్ఎస్ , కాంగ్రెస్ నాయకులు ఒక్కటేనని కేంద్ర బొగ్గు, గణుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా ఆయన మంగళవారం ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఇందులో బీఆర్ఎస్, కాంగ్రెస్ లు అవినీతి లో ఒకే కుటుంబానికి చెందిన రెండు పార్టీలు అని విమర్శించారు. అంతేగాక కొత్త పేరుతో కొత్త స్కాం అంటూ.. బీఆర్ఎస్ కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథలతో అవినీతికి పాల్పడితే.. కాంగ్రెస్ మూసీ సుందరీకరణ, హైడ్రా సహా మరిన్ని స్కీంలతో అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. దీనిపై కొత్త పేర్లతో కొత్త పథకాలు పెట్టి రెండు పార్టీలు ఒకే రకమైన అవినీతికి పాల్పడుతున్నాయని సంచలన కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.




శ్రీశైల మల్లన్న భక్తులకు గుడ్‌న్యూస్.. ఇక మూడు విడుతల్లో స్పర్శ దర్శనం..!.



2లో

పూటుగ తాగి చోరీ చేసిన చోటే నిద్రపోయిన దొంగ..తాగింది దిగేసరికి ఏమైందంటే..!



3లో

క్లాస్ రూమ్‌లో యంగ్ టీచర్ డ్యాన్స్..

సోషల్ మీడియా షేక్..



3లో

రాజ్యాంగంపై చర్చకు బీజేపీ సన్నాహాలు..

లోక్‌సభలో సమాధానం ఇవ్వనున్న ప్రధాని..!



3లో

# నా బిడ్డలారా..

# నేను కోరుకునేది ఇదే..




## నిజంగా తెలంగాణ తల్లి మాట్లాడుతోందా...?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10 : సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారం అట్టహాసంగా ఆవిష్కరించింది. అంతకుముందే.. తెలంగాణ తల్లి రూపాన్ని విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా.. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో 20 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించగా.. కాగా మంగళవారం ఆ తల్లి.. తెలంగాణ బిడ్డలను ఉద్దేశించి మాట్లాడింది. తన దీవెనలు అందించింది. అదేంటీ అనుకుంటున్నారా.. అయితే.. ఈ స్టోరీ చదివేయండి.**

"నేనూ మీ తెలంగాణ తల్లిని.. ఎన్నో ఆత్మ బలిదానాల మధ్య నన్ను తెచ్చుకున్న నా బిడ్డలారా.. మీ అందరికీ నేను తోడుగా.. తెలంగాణ ముఖ చిత్ర రూపంలో నేను ఎప్పుడు మీ వెన్నంటే ఉండి మీకు ధైర్యాన్ని ఇస్తాను. తెలంగాణ ఎప్పుడు సశ్యశామలంగా కోటి రతనాలతో పచ్చని తోరణంలా కళకళలాడుతూ ఉండాలని నేను కోరుకుంటున్నాను. నా దీవెనలు మీకు ఎప్పటికీ ఉంటాయి." అంటూ తెలంగాణ తల్లి.. తెలంగాణ ప్రజలకు తన దీవెనలు.. విత్ ఎక్స్‌ప్రెషన్స్ అందించింది. ఇంకా నమ్మశక్యం కావట్లేదా? ఇప్పుడైనా నమ్ముతారా..! ప్రస్తుతం డిజిటల్ లోకాన్ని దున్నేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి ఏదీ మినహాయింపు కాదన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకుని.. నెటిజన్లు రకరకాల ఆసక్తికర వీడియోలు సృష్టిస్తున్నారు. ఫొటోల్లోని బొమ్మలతో కూడా మాట్లాడించేస్తున్నారు. కాగా.. ఇటీవల ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకుని.. పలు మీడియా సంస్థలు కృత్రిమ న్యూస్ రీడర్లతో వార్తలు కూడా చదివేంచేస్తున్నారు. ఈ క్రమంలోనే.. తెలంగాణ తల్లితో కూడా మాట్లాడించేశారు కొందరు నెటిజన్లు. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

ఈ వీడియోలో తెలంగాణ తల్లే నిజంగా మాట్లాడుతుందా అన్నట్టుగా.. వచ్చే మాటలకు అనుగుణంగా పెదాల కదలికలు, కనురెప్పలు వాల్చటం, మాటలకు అనుగుణంగా ముఖంలో హావాభావాలు అచ్చంగా తెలంగాణ తల్లే మాట్లాడినట్టుగా క్రియేట్ చేయటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ వీడియో చూసి.. చాలా మంది ఫిదా అయిపోతున్నారు. ఈ విడియోపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఒకనోక సందర్భంలో మహానటి సావిత్రిని చూసిన భావన కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిన్నటివరకు తెలంగాణ తల్లిని చూస్తుంటే.. తమ ఇళ్లలో ఉండే తల్లిని చూస్తున్నట్టే ఉందంటూ కొందరు రాజకీయ నేతలు చెప్తూ వస్తుండగా.. ఈరోజు ఏకంగా ఆ తల్లితో మాట్లాడించి.. నిజంగానే అందరికీ దగ్గర చేసే ప్రయత్నం చేశారు.

# రెండు రోజులపాటు కొత్త ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు శిక్షణా తరగతులు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:** హైదరాబాదు నగరంలోని డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో బుధ, గురు వారాల్లో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు శిక్షణా తరగతులు జరగనున్నాయి.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనపరిషత్తు సభ్యులకు ఏర్పాటు చేసిన ఓరియెంటేషన్ ప్రోగ్రాం ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, లేజిస్లేచర్ సెక్రటరీ నరసింహా చార్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్, సంబంధిత అధికారులు చేసిన ఏర్పాట్లను వివరించారు. శాసన సభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు ఈ అవగాహన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని స్పీకర్ ప్రసాద్, చైర్మన్ గుత్తా సూచించారు.

# శాసన సభ్యుల అవగాహన తరగతులు బహిష్కరిస్తున్నాం : కేటీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:** నేటి నుంచి జరిగే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అవగాహన తరగతులను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. మా హక్కులకు భంగం కలిగేలా స్పీకర్ వ్యవహరించారని కేటీఆర్ తెలిపారు. తొలిరోజే తమను లోపలికి రాకుండా అరెస్టు చేయించారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలు ఎత్తిచూపితే

మిగతా 2లో

# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం.. పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 10:** రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. రాజ్యసభ చైర్మన్.. ప్రతిపక్షం పట్ల పక్షపాతం చూపిస్తున్నారని ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కూటమి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. అవిశ్వాస తీర్మానానికి తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ, ఆమ్ ఆద్మీ పార్టీ సహా ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. తీర్మానం ప్రవేశపెట్టేందు కు 50 మంది ఎంపీల మద్దతు

మిగతా 2లో



# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి.. మూడు రోజుల పాటు మకాం..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు ఢిల్లీ, జైపూర్‌లలో పర్యటించనున్నారు. నేటి నుంచి రేపు 12, ఎల్లుండి 13న మూడు రోజుల పాటు సీఎం పర్యటన ఉంటుందని అధికారిక వర్గాలు తెలిపాయి. రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లారు అక్కడి నుంచి జైపూర్ చేరుకుంటారు. బంధువు వివాహానికి హాజరై మళ్లీ ఈ రోజు సాయంత్రం తిరిగి ఢిల్లీ వెళ్లనున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున కేంద్ర మంత్రులు ఢిల్లీలో అందుబాటులో ఉండనున్నారు. పలువురు మంత్రులను కలిసేందుకు అపాయింట్‌మెంట్‌లు తీసుకున్నట్లు తెలుస్తోంది. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉంది. మూడు రోజుల పర్యటనలో ఏఐసీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# రాహుల్ గాంధీ చేసిందే మేము చేశాము.. అందులో తప్పేముంది..




2

# భార్య మాటలు విని చెడు మార్గంలో.. కొడుకుపై మోహన్ బాబు సంచలన ఆడియో



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:** ఆస్తి తగాదాల విషయంలో మంచు ఫ్యామిలీ లో గత రెండు, మూడు రోజులుగా గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సినీ నటుడు మంచు మోహన్ బాబు కొడుకు పై విడుదల చేసిన ఆడియో సంచలనం రేపుతోంది. ఈ ఆడియోలో మోహన్ బాబు తన చిన్న కొడుకు మనోజ్ ను ఉద్దేశించి ఆసక్తికర

మిగతా 2లో

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



# ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించం: ఎమ్మెల్సీ కవిత

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:** గ్రాండ్‌గా ఉండే తెలంగాణ తల్లిని తీసి.. బీద తల్లిని పెట్టామని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్తున్నాడని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూలేరన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయి. పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు. మహిళలకేమో విగ్రహాలు.. మగవాళ్లకేమో వరాలా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు స్థలాలు, డబ్బులిస్తామన్నరు. గుర్తింపునకు మల్లు స్వరాజ్యం, విమలక్క, సంధ్య పనికిరారా అని ప్రశ్నించారు. గ్రాండ్‌గా




ఉండే తల్లిని తీసేసి.. బీద తల్లిని పెట్టినమని రేవంత్ గొప్పలు చెప్తుండు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అన్ని ప్రశ్నించారు.

# అమరావతి రాజధాని నిర్మాణం ఇక చకచకా.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 10:** రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు ఇక చకచకా సాగనున్నాయి.. అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలియచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం.. సీఆర్డీఏ అథారిటీ అమోదించిన 20 సివిల్ పనులకు ఆమోదాన్ని తెలియచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.. రాజధానిలో చేపట్టనున్న ఈ 20 సివిల్ పనులకు 11,467 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనా వేశారు.. ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా కార్యాచరణ సిద్ధం చేశారు.. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్టమెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణం పూర్తికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది ప్రభుత్వం.. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం కూడా నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే.. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఈ నిధుల్ని వెచ్చించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది.. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరు కొండవద్ద రిజర్వాయర్ నిర్మాణం కోసం 1585 కోట్ల రూపాయాలు వెచ్చించనుంది సీఆర్డీఏ.. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లుతో 1200 అపార్టమెంట్ల నిర్మాణం కోసం 984 కోట్ల రూపాయలు కేటాయించనున్నారు.. రాజధాని పరిధిలో వరద నీటి కాలువలు, డ్రెయిన్లు, నీటి సరఫరా నెట్వర్క్, సీవరేజి, యుటిలిటీ డక్టులు, పాదచారుల బాట, సైకిల్ ట్రాక్ లు ఏర్పాటు కోసం నిధులను వెచ్చించాలని నిర్ణయం తీసుకున్నారు.. మొత్తంగా 20 సివిల్ పనులకు గానూ 11,467 కోట్ల రూపాయల మేర వ్యయం చేసేందుకు ఆమోదం తెలిపింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం..

## శ్రీశైల మల్లన్న భక్తులకు గుడ్‌న్యూస్.. ఇక మూడు విడుతల్లో స్పర్శ దర్శనం..!



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 10:** శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి భక్తులకు దేవస్థానం శుభవార్త చెప్పింది. ప్రతి శని, ఆది, సోమవారాలు, సెలవుదినాలు, రద్దీ రోజుల్లో స్వామివారి స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. భక్తుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. సర్వదర్శనం క్యూలైన్లలో సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోజుకు మూడు విడుతల్లో స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే ఈ స్పర్శ దర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాల్సిన ఉంటుందన్నారు. కరెంట్ బుకింగ్ ద్వారా పొందేందుకు అవకాశం లేదని పేర్కొన్నారు. అయితే, శని, ఆది, సోమవారాలు, రద్దీ రోజుల్లో స్వామి వార్ల స్పర్శ దర్శనాన్ని పూర్తిగా నిలిపివేసి.. పూర్తిగా అలంకార దర్శనం కల్పించాలనే నిర్ణయం తీసుకున్నట్లు దేవస్థానం పేర్కొంది.

## నరేందర్‌రెడ్డి, సురేష్ సహకరించట్లేదు.. కస్టడీని మరో రెండు రోజులు పొడిగించండి..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:** మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు విచారణ చేపట్టారు. అయితే కస్టడీలో ఉన్న నరేందర్ రెడ్డి తమకు సహకరించట్లేదంటూ పోలీసులు నివేదిక ఇచ్చారు. మరో రెండు రోజులపాటు కస్టడీని పొడిగించాలని పోలీసులు నివేదికలో కోరారు. లగచర్ల ఘటనలో అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కోర్టు అనుమతితో రెండు రోజులు పోలీసులు కస్టడీకి తీస్కుని విచారిస్తున్న విషయం తెలిసిందే.అయితే పట్నం విచారణకు సహకరించ లేదని, తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడని పోలీసులు నివేదించారు. మరో ప్రధాన నిందితుడు సురేష్ ఇచ్చిన వివరాల ఆధారంగా కోస్గికి చెందిన ఎక్సైజ్ అధికారుల నుండి మద్యం విక్రయాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. ఘటనలకు ముందు స్థానికులకు సురేష్ మందు పార్టీలు ఇచ్చినట్లు సమాచారం. పట్నం, సురేష్ ను కలిపి విచారించడానికి మరి కొన్ని రోజులు కస్టడీకి ఇవ్వాలని కోర్టును పోలీసులు కోరనున్నట్లు సమాచారం!

## 'లక్కీ భాస్కర్' సినిమా చూశారు.. 9వ తరగతి విద్యార్థులు అదృశ్యమయ్యారు..!





**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 10:** ఏపీ విశాఖపట్నం నగరంలో నలుగురు విద్యార్థుల మిస్సింగ్ కలకలం రేపింది. ఈ మధ్య రిలీజ్ అయినా లక్కీ భాస్కర్ అనే మూవీ చూసిన విద్యార్థులు అందులో హీరో తరహాలో సులువుగా డబ్బులు సంపాదించవచ్చు.. కార్లు, ఇళ్లు కొనేసి తిరిగి వస్తామని స్నేహితుల వద్ద చెప్పి హాస్టల్ నుండి పరారయ్యారని తెలుస్తోంది.. మహారాణి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది.. ఎస్టీ అన్నాస్ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు కిరణ్ కుమార్, కార్తీక్, చరణ్ తేజ, రఘుగా గుర్తించారు.. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.. ఆచూకీ కోసం రైల్వే స్టేషన్, బస్ స్టాండ్స్ లోని సీసీటీవీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. అయితే, సినిమాల ప్రభావం కొంత మేర ప్రజలపై ఉంటుందంటారు.. కానీ, స్కూల్ విద్యార్థులే సినిమా చూసి.. హాస్టల్ నుంచి వెళ్లిపోవడం కలకలం రేపుతోంది.. కాగా, 1989-92 బ్యాక్‌డ్రాప్‌తో వచ్చిన సినిమా లక్కీ భాస్కర్.. ఈ మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా హిట్ టాక్ సొంతం చేసుకుంది.. ఇక, ఓటీటీలోనూ ఈ సినిమా దుమ్మురేపుతుందనే చెప్పాలి.. హీరో.. ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఓ సాధారణ బ్యాంక్ ఉద్యోగిగా పనిచేస్తూ ఉంటాడు. తనకు వచ్చే జీతంతో కుటుంబం మొత్తాన్ని నడిపించడానికి నానా కష్టాలు పడతాడు.. ఆ తర్వాత బ్యాంకులో లోన్ తీసుకోవడానికి వచ్చిన ఓ వ్యక్తితో కలిసి పెద్ద రిస్క్ చేయడం ఓవైపు అయితే.. మరోవైపు.. ఏకంగా బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్ కూడా అవుతాడు.. కోట్లు సంపాదించి చివరకు సీబీఐకి విచారణ ఎదుర్కుంటాడు.. మేం కూడా ఆ తరహాలో సంపాదిస్తామంటూ.. స్కూల్ విద్యార్థులు.. అది కూడా.. ఏమీ తెలియని వయస్సులో ఉన్న బాలురు హాస్టల్ నుంచి వెళ్లిపోవడం కలకలం రేపుతోంది..

## ఘనంగా ఎమ్మెల్యే కాలేరు పుట్టిన రోజు వేడుకలు.... తమ అభిమాన నేతకు వెల్లువెత్తిన శుభాకాంక్షల





**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 10:** హైదరాబాద్ అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంబర్ పేట నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు.. తమ అభిమాన నేతకు వినూత్నరీతుల్లో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కాలేరు పిలుపు మేరకు ఎక్కడిక్కకడ సేవా కార్యక్రమాలు నిర్వహించిన గులాబీ శ్రేణులు.. కాలేరు పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇక కాలేరు పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అధికారిక సైట్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఇక తన పుట్టిన రోజు సందర్భంగా గులాబీ బాస్ కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ను కలువగా వారు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.




## శాసన సభ్యుల అవగాహన తరగతులు బహిష్కరిస్తున్నాం : కేటీఆర్

అరెస్టు చేశారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ పార్టీ ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారని కేటీఆర్ అన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనూ తమ గొంతు నొక్కేలా వ్యవహరించారని తెలిపారు. తమకు అవకాశం ఇవ్వకుండా స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించారని పేర్కొన్నారు. తమ శాసనసభ్యుల్లో అతి తక్కువ మంది మాత్రమే కొత్త వాళ్లు ఉన్నారని తెలిపారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న స్పీకర్ వ్యవహారశైలికి నిరసనగా రేపటి నుంచి జరగనున్న అవగాహన తరగతులను బహిష్కరిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా పార్టీలకు అతీతంగా ఎలాంటి వివక్ష లేకుండా వ్యవహరించాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశారు.

## రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం.. పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి

ఉండాల్సి ఉండగా.. దాదాపు 70 మంది ఎంపీలు సంతకాలు చేసినట్లుగా తెలుస్తోంది. రాజ్యసభ చైర్మన్‌పై ఇండియా కూటమి అధికారికంగా అవిశ్వాస తీర్మానాన్ని సమర్పించిందని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ ఎక్స్ ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. సభ సెక్రెటేరియట్‌కు కూటమి నేతలు నోటీసు అందించారు. రూల్‌బుక్ ప్రకారం.. ధన్‌కర్‌ను తొలగించే తీర్మానాన్ని సాధారణ మెజారిటీతో ఆమోదించాలి. ప్రతిపక్షాలకు స్పష్టమైన మెజారిటీ లేనందున ఛైర్మన్ తొలగించే అవకాశం లేదని తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి, వ్యాపారవేత్త జార్జ్ సోరోస్‌కు మధ్య సంబంధాలున్నాయనే ఆరోపణలతో సభలో గందరగోళం నెలకొంది. భారతీయ జనతా పార్టీ ఎంపీలు, విపక్ష సభ్యులు వాగ్వాదానికి దిగడంతో ఉభయ సభల్లో గందరగోళం ఏర్పడిన కొద్దిసేపటికే అవిశ్వా తీర్మాన నోటీసు సమర్పించారు.

## రాహుల్ గాంధీ చేసిందే మేము చేశాము.. అందులో తప్పేముంది..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:** రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ప్రతి రోజూ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని మోడీ, అదానీ స్నేహితులంటూ టీ షర్టులు ధరించి నిరసన తెలుపుతున్నారు. ఇదే అంశాన్ని ప్రశ్నిస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు. డియర్ రాహుల్ గాంధీ.. ఇది ఎలాంటి ద్వంద్వ వైఖరి అన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మీరు పార్లమెంటులో అదానీ-మోడీ బొమ్మ ఉన్న టీ షర్ట్ ధరించడం సరైనదే అయితే, మరి మేము అసెంబ్లీలో అదాని-రేవంత్ ఫోటోలతో వెళతామంటే ఎందుకు అనుమంతిచలేదు అని అన్నారు. ఈ ఘటనపై రాహుల్ స్పందించాలని, దయచేసి చెప్పాలని రాహుల్, కేటీఆర్ లు.. టీషర్ట్ ధరించిన వున్న ఫోటోలను తన ఎక్స్ లో షేర్ చేశారు. మీరు చేస్తే న్యాయం.. మేము చేస్తే అరెస్టులా? అని మండిపడ్డారు. మీరు చేసిందే కదా.. మేము చేశాము.. అందులో తప్పేముంది? అని ట్వీట్ చేశారు.

## భార్య మాటలు విని చెడు మార్గంలో.. కొడుకుపై మోహన్ బాబు సంచలన ఆడియో

వ్యాఖ్యలు చేశాడు. ఈ ఆడియోలో మోహన్ బాబు.. "మనోజ్.. నిన్ను అల్లారుముద్దుగా పెంచాను.. నీ చదువు కోసం చాలా ఖర్చు పెట్టానని భావోద్వేగబరిత వ్యాఖ్యలు చేశారు.

భార్య మాటలు విని నువ్వు నా గుండెలపై తన్నావని, తాగుడుకు అలవాటు పడి చెడు మార్గంలో వెళ్తున్నావని అన్నారు. కొన్ని కారణాల వల్ల ఇద్దరం ఘర్షణ పడ్డామని, ప్రతి ఇంట్లో గొడవలు ఉంటాయని, మనోజ్ నన్ను కొట్ట లేదు" అని మోహన్ బాబు వ్యాఖ్యానించారు. కాగా ఆస్తి గొడవల కారణంగా మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ ఒకరిపై మరొకరు కేసులు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఇవాళ సాయంత్రం అదనపు డీజీపీని కలిసిన అనంతరం మనోజ్ జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంటికి వెళ్లాడు. సెక్యూరిటీ సిబ్బంది లోపలికి రానివ్వకపోవడంతో గేట్లు తోసుకొని మీడియాతో సహా లోపలికి వెళ్లాడు. దీంతో బయటకి వచ్చిన మోహన్ బాబు మీడియా వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. గోడవల గురించి వివరణ అడిగిన ఓ మీడియా జర్నలిస్ట్ పై దాడి చేశాడు.

(మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య ఘర్షనలకు సంబంధించి మరిన్ని వార్తలు 4వ పేజీలో)

## అధైర్యపడొద్దు.. మీ అందరికీ అండగా నేనున్నా.. ఆశా వర్కర్‌లకు కేటీఆర్ భరోసా



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:**ఆశా వర్కర్లపట్ల తెలంగాణ పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లిన ఆయన.. సోమవారం పోలీసుల దాడిలో గాయపడిన ఆశావర్కర్లను పరామర్శించారు. అనంతరం ఆస్పత్రి బయట మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేసిన ఆశావర్కర్లపై పోలీసులు దౌర్జన్యం చేశారని అన్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆశావర్కర్లపట్ల సోమవారం ఒక దుశ్శాసన పర్వమే కొనసాగిందని మండిపడ్డారు. కనీసం మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు ఈడ్చుకొని వెళ్తారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల్లో ఆశా వర్కర్ల వేతనాలను రూ.18 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ఇప్పుడు ఏడాది పూర్తయినా ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో వారు కోఠిలోని కార్యాలయానికి వచ్చి నిరసన తెలిపితే దౌర్జన్యం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కారు చేసిన దుశ్శాసన పర్వాన్ని తెలంగాణ ఆడబిడ్డలు మరిచిపోరని అన్నారు.'మీరందరూ ధైర్యంగా ఉండండి.. మీ అందరికీ అండగా నేనున్నా..' అని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు.

## విగ్రహాల మీద ఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేదా.. ఫుడ్ పాయిజన్ ఘటనలపై హరీశ్‌రావు ఆగ్రహం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 10:** గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహాల మీద ఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేదా అని మండిపడ్డారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, పిల్లల భవిష్యత్తు పై లేదా? అని ప్రశ్నించారు.రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. పది రోజులు కాకముందే నేడు వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది ఆసుపత్రి పాలైన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఇంకెంత దారుణ పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS Local 2 Global
https://epaper.eyyaltynews.com/
బుధవారం 11 -12-2024



# ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు.. పెరిగిన ఐటీ, మెటల్ షేర్లు..

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళశారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సూచీలు ఆ తర్వాత స్వల్పంగా దిగజారాయి. చివరకు స్వల్పంగా కోలుకొని ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే.. 81,575.96 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,726.34 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. చివరకు 81,182.69 పాయింట్లకు తగ్గింది. చివరక 1.59 స్వల్పంగా పెరిగి.. 81,510.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 8.95 పాయింట్లు తగ్గి.. 24,610.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,970 షేర్లు పెరిగాయి. 1,828 షేర్లు పతనమై.. మరో 122 షేర్లు మాత్రం మారలేదు.



## క్లాస్ రూమ్ లో యంగ్ టీచర్ డ్యాన్స్.. సోషల్ మీడియా షేక్ ...



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 10:** డ్యాన్స్ ప్రియులు తరచుగా తమ ట్యాలెంట్‌ను బయటపెడుతుంటారు. ఇందుకోసం కొందరు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను వేదికగా ఎంచుకుంటారు. రీల్ పేరుతో తమ నృత్య ప్రదర్శనను ప్రపంచానికి పరిచయం చేయాలని ఆరాట పడుతుంటారు. ఈ క్రమంలో తామున్న ప్రదేశం, తమకున్న పరువును కూడా మర్చిపోతారు. అలాంటి పనే చేసింది ఇక్కడో స్కూల్ టీచర్. రీల్స్ మోజులో పిల్లల ఆరాధ్యదైవమైన ఉపాధ్యాయురాలు క్లాస్ రూమ్‌లో ఇలా రెచ్చిపోయింది.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ వీడియోలో తరగతి గది దృశ్యం కనిపిస్తుంది. ఇక్కడ తెల్లటి దుస్తులు ధరించిన కొందరు విద్యార్థినులు భోజనం చేస్తున్నారు. మెరూన్ కలర్ చీర ధరించి ఉన్న ఓ ఉపాధ్యాయురాలు బ్లాక్ బోర్డు ముందు తన డ్యాన్స్ పర్ఫామెన్స్‌తో విద్యార్థులను ఆకట్టుకుంది. భోజ్‌పురి పాట బ్యాక్‌గ్రౌండ్‌లో ప్లే అవుతుండగా, మేడమ్ గ్రేడ్ నటిలా నడుము ఊపుతూ డ్యాన్స్ చేస్తున్నారు. పాటలో రిథమ్ పెరిగే కొద్దీ మేడం కూడా రెచ్చిపోతున్నారు. క్లాస్ రూమ్‌లో ఉన్న అమ్మాయిలు మేడమ్ చేసిన ఈ డ్యాన్స్ చూసి చలించిపోయారు. కానీ ఇప్పుడు ఆమె టీచర్ కాబట్టి ఏమీ చెప్పలేకపోతున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో అంతకంతకూ వైరల్ అవుతోంది

## డొనాల్డ్ ట్రంప్‌కు కెనడా ప్రధాని ట్రూడో వార్నింగ్..




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 10:** హాలీఫాక్స్ ఛాంబరాఫ్ కామర్స్ నిర్వహించిన కార్యక్రమంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మాట్లాడుతూ.. తమపై ట్రంప్ అదనపు టారీఫ్ లు విధిస్తే.. తాము ప్రతి చర్యలకు దిగుతామని వార్నింగ్ ఇచ్చారు.
అమెరికాలో ట్రంప్ గత కార్యవర్గంతో పోలిస్తే.. కొత్త బృందంతో డీల్ చేయడం కొంచెం కష్టమైనదన్నారు. అయితే, ప్రజల జీవితాలను సరళతరం చేస్తానన్న చెప్పి అధికారంలోకి వచ్చారు ట్రంప్.. కానీ, ఇప్పుడు వారికి అసలు విషయాలు బోధపడుతున్నాయి. కెనడా నుంచి వచ్చే ప్రతి వస్తువుపై పన్నులూ విధించడం వల్ల జీవన వ్యయాలు మరింత పెరిగిపోతాయని యూఎస్ ప్రజలకు అర్థమవుతోందని జస్టిన్ ట్రూడో చెప్పుకొచ్చారు.

## సైబర్ నేరాలు, డీప్ ఫేక్ పట్ల అప్రమత్తంగా ఉండాలి- ముర్ము




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 10:** సైబర్ నేరాలు, డీప్ ఫేక్ పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. 'మానవ హక్కుల దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సవాళ్లు పొంచిఉన్నాయని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ త్వరగా వ్యాప్తి చెందుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలు, డీప్ ఫేక్, ప్రజల గోప్యతకు భంగం వంటి విషయాలు మనకు కొత్త ముప్పుగా మారాయన్నారు. వీటిని నివారించాలంటే ప్రజల హక్కులను, గౌరవాన్ని కాపాడే డిజిటల్ వాతావరణాన్ని కల్పించడం చాలా ముఖ్యమని అన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచేందుకు తీవ్రంగా కృషి చేస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో సైబర్ నేరాలతో పాటు వాతావరణంలో వచ్చే వివిధ రకాల మార్పులను ఎదుర్కొంటోందని ముర్ము అన్నారు.

## ఫూటుగ తాగి చోరీ చేసిన చోటే నిద్రపోయిన దొంగ.. తాగింది దిగేసరికి ఏమైందంటే..!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 10:** అరడజను చోట్ల దొంగతనం చేసి అక్కడే పడుకున్నాడు. ఉదయం వరకు కళ్లు తెరవలేదు.. కానీ, తెల్లవారి నిద్ర లేచే సరికి అతనికి అంతా తలకిందులుగా కనిపించింది. పొలాల్లో కేబుల్స్ దొంగిలించేందుకు వచ్చిన ఓ దొంగను చెట్టుకు తలకిందులుగా వేలాడదీసిన షాకింగ్ ఘటన ఇంటర్‌నెట్‌లో వైరల్‌గా మారింది. రాత్రి కేబుల్స్ దొంగిలించిన ఒక వ్యక్తి ఊరి చివర పొలంలో ఉన్న ఒక గుడిసెలో తప్పతాగి నిద్రపోయాడు..ఉదయం వరకు కళ్లు తెరవలేదు. ఉదయం లేచిన వెంటనే చెట్టుకు తలకిందులుగా వేలాడుతూ కనిపించాడు. ఆ తరువాత ఏం జరిగిందో పూర్తి వివరాల్లోకి వెళితే..రాజస్థాన్‌లోని బుండి గ్రామంలో ఓ విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతోంది. బుండి గ్రామానికి చెందని హన్సరాజ్ అనే వ్యక్తి ఊరు శివార్లలోని పొల్లాల్లోకి వెళ్లి కరెంటు వైర్లు దొంగిలించాడు. చోరీ అనంతరం వైర్లు అన్నింటిని బ్యాగులో సర్దుకున్నాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న ఆ దొంగ ఆ తర్వాత కూడా తన వెంట తెచ్చుకున్న మద్యాన్ని సేవించాడు. ఫూటుగా తాగాక, మత్తు నశాలానికి ఎక్కింది.. మత్తుగా నిద్రముంచుకొచ్చింది. ఇంకేం అక్కడే ఓ పొలం గట్టున ఉన్న గుడిసెలో హాయిగా పడకేశాడు. మద్యం మత్తులో జోగుతున్న అతడిని తెల్లవారినా మెళుకువ రాలేదు. తీరా తెల్లవారాకా అతడి పరిస్థితి ఏంటో అర్థం కాలేదు మనోడికి. తీరా తెల్లవారింది. ఇంతలోనే పొలం పనుల కోసం వచ్చిన రైతులు, కూలీలు గుడిసెలో నిద్రపోతున్న దొంగను గమనించారు. దొంగతనం చేసి అక్కడే నిద్రపోతున్న అతడిని పట్టుకుని అక్కడే చితక్కొట్టారు. ఆ తర్వాత ఊర్లోకి తీసుకొచ్చి, ఊరి నడుమ ఉన్న పెద్ద చెట్టుకు వేలాడ దీశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దొంగను స్టేషన్‌కు తీసుకెళ్లారు. కాగా, ఇదంతా వీడియో తీసిన కొందరు స్థానికులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయటంతో ఇది కాస్త వైరల్ అవుతోంది

## భార్య టార్చర్ భరించలేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సూసైడ్.. కన్నీరు పెట్టిస్తున్న వీడియో..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 10:** భార్య వేధింపులతో విసిగిపోయిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బెంగళూర్‌లో జరిగింది. 34 ఏళ్ల అతుల్ సుభాష్ అనే వ్యక్తి బెంగళూర్‌లో తన ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బెంగళూర్ పోలీసులు సూసైడ్ నోట్‌ని కనుగొన్నారు. ప్రస్తుతం ఈ ఘటన దేశవ్యాప్తంగా ఎక్స్‌లో ట్రెండ్ అవుతోంది. అతుల్‌కి న్యాయం చేయాలంటూ నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. బీహార్‌కి చెందిన అతుల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. బెంగళూర్‌లోని మంజునాథ్ లేఅవుట్‌లో నివాసం ఉంటున్నారు. చనిపోయే ముందు రికార్డ్ చేసిన వీడియోని చూస్తే అతుల్ ఎంతటి క్షోభ అనుభవించాడనేది తెలియజేస్తోంది. ఫ్లాట్‌లో "న్యాయం జరగాలి" అనే ప్లకార్డుని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
అతుల్ నుంచి విడిపోయిన భార్య, అతడి తల్లిదండ్రులపై తప్పుడు కేసు పెట్టిందని, దీంతో ఆయన మానసికంగా కుంగిపోయినట్లు సోదరుడు బికాస్ కుమార్ పోలీసులకు తెలిపారు. అతుల్ తన భార్య, ఉత్తర్ ప్రదేశ్ జౌన్‌పూర్ న్యాయమూర్తిపై వీడియోలో ఆరోపణలు చేశాడు. తప్పుడు కేసులతో న్యాయవ్యవస్థ వేధించడంపై ఆయన రాష్ట్రపతికి లేఖ రాశారు. మరో నోట్‌లో తన భార్య తనపై మోపిన అన్ని అభియోగాల్లో తాను నిర్దోషి అని చెప్పాడు. అతుల్ భార్య, అతడిపై వరకట్న నిషేధం, క్రూరత్వం వంటి కేసులు పెట్టిందని, ఈ తప్పుడు కేసుల్లో తన తల్లిదండ్రుల్ని, సోదరుడిని వేధించడం మానుకోవాలని కోర్టును కోరారు. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు ఆయన రికార్డ్ చేసిన వీడియో, వదిలిపెట్టిన నోట్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్ ద్వారా 2019లో తన కుమారుడు వివాహం చేసుకున్నట్లు అతుల్ తల్లిదండ్రులు తెలిపారు. వీరిద్దరికి ఏడాది తర్వాత కుమారుడు జన్మించాడు. తన భార్య కుటుంబీకులు లక్షల్లో డబ్బులు డిమాండ్ చేసేవారని అతుల్ ఆరోపించారు.
డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో, అతుల్ భార్య 2021లో కొడుకుతో కలిసి బెంగళూర్ నుంచి పుట్టింటికి వెళ్లిపోయింది. ఏడాడి తర్వాత, తనపై తన కుటుంబపై హత్య, అసహజ సెక్స్‌తో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అతుల్ సూసైడ్ నోట్‌లో చెప్పారు. కేసుని పరిష్కరించడానికి భార్య, ఆమె కుటుంబం మొదటగా రూ. 1 కోటి, ఆ తర్వాత దానిని రూ. 3 కోట్లకు పెంచారని అతుల్ చెప్పారు. తన భార్య, బిడ్డకు భరణంగా నెలకు రూ. 80,000 చెల్లించాలని కోర్టు కోరగా, ఆమె నెలకు రూ. 2 లక్షలు డిమాండ్ చేసిందని చెప్పారు. కోర్టు విచారణలో సందర్భంగా.. తప్పుడు కేసులతో మగాళ్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని జడ్జికి చెప్పగా, తన భార్య 'మీరెందుకు చేసుకోరు' అని చెప్పిందని, దీనికి జడ్జ్ నవ్వుతూ ఆమెని రూం నుంచి బయటకు వెళ్లమని చెప్పాడని, తన కుటుంబం గురించి ఆలోచించాలని న్యాయమూర్తి చెప్పాడని, కేసుని పరిష్కరించుకోవడానికి రూ. 5 లక్షలు డిమాండ్ చేశాడని అతుల్ ఆరోపించారు.

## కేజ్రీవాల్ అద్దాల బంగ్లా వీడియో వైరల్.. బీజేపీ ట్వీట్‌పై ఆప్ ఫైర్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 10 :** దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలు మూడు జాతీయ పార్టీలకు ఎంతో ప్రతిష్టాత్మకమైనవి. దీంతో ప్రధాన పార్టీలు సన్నద్ధం అయిపోతున్నాయి. అంతేకాకుండా ఇప్పటినుంచే మాటల-తూటాలు పేల్చుకుంటున్నాయి. తాజాగా ఆప్ వర్సెస్ బీజేపీగా సీన్ మారిపోయింది. సామాన్యుడిని అంటూ చెప్పుకునే కేజ్రీవాల్ ఎలాంటి లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్నారో చూడండి అంటూ బీజేపీ ఒక వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేజ్రీవాల్ కోట్లు ఖర్చు చేసి ఇంటిని మార్పులు, చేర్పులు చేశారని బీజేపీ ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. లిక్కర్ స్కామ్‌లో దోచుకున్న డబ్బుతో విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని కమలనాథులు ఆరోపించారు. ప్రజాధనంతో ఇంద్రభవనాన్ని నిర్మించుకున్నారని బీజేపీ ధ్వజమెత్తింది. ఈ మేరకు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ 'ఎక్స్' ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. ఢిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న సీఎం బంగ్లా వీడియో అని పేర్కొంది. కేజ్రీవాల్.. సీఎంగా ఉన్నప్పుడు ఈ బంగ్లానే ఉపయోగించారని తెలిపారు. ఈ బంగ్లాను అద్దాల మేడగా అభివర్ణించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి 7-స్టార్ రిసార్ట్ నిర్మించుకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రానైట్, లైటింగ్ కోసం రూ.1.9 కోట్లు, ఇతరత్రా సివిల్ వర్క్ కోసం రూ.1.5 కోట్లు, జిమ్, స్పా వంటి వాటి కోసం రూ.35 లక్షలు.. ఇలా మొత్తంగా రూ.3.75 కోట్లు ఖర్చు చేసి ఈ భవనాన్ని లగ్జరీగా మార్చుకున్నారని ఆరోపించారు. కామన్ మ్యాన్ అని చెప్పుకునే కేజ్రీవాల్.. ప్రజల సొమ్మును ఇలా దోచుకున్నారో చూడండి అంటూ ధ్వజమెత్తారు.

## రాజ్యాంగంపై చర్చకు బీజేపీ సన్నాహాలు.. లోక్‌సభలో సమాధానం ఇవ్వనున్న ప్రధాని!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 10:** రాజ్యాంగంపై చర్చకు బీజేపీ పూర్తి స్థాయిలో సన్నాహాలు చేస్తోంది. లోక్‌సభలో జరిగే ఈ చర్చలో ప్రధాని మోదీ కూడా పాల్గొని సమాధానం ఇవ్వనున్నారు. డిసెంబర్ 13-14 తేదీల్లో లోక్‌సభలో, డిసెంబర్ 16-17 తేదీల్లో రాజ్యసభలో ఈ చర్చ జరగనుంది. రాజ్యాంగం పట్ల తమకున్న నిబద్ధతను ప్రదర్శించి ప్రతిపక్షాలపై దాడి చేయడమే బీజేపీ లక్ష్యం. 2024 ఎన్నికలకు ముందు, బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందని ప్రతిపక్షాలు ఆరోపించాయి, దీనికి బీజేపీ ఇప్పుడు సమాధానం చెప్పాలనుకుంటోందని తెలుస్తోంది.పార్లమెంట్ ఉభయ సభల్లో రెండు రోజుల పాటు రాజ్యాంగంపై చర్చ జరగనుంది. డిసెంబర్ 13, 14 తేదీల్లో లోక్‌సభలో, డిసెంబర్ 16, 17 తేదీల్లో రాజ్యసభలో ఈ చర్చ జరగనుంది. బీజేపీ పెద్ద నేతలంతా ఈ చర్చలో పాల్గొంటారు. ఈ చర్చపై లోక్‌సభలో ప్రధాని మోదీ స్పందించనున్నారు. అమిత్ షా రాజ్యసభలో చర్చను ప్రారంభించవచ్చు. జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ కూడా తమ తమ సభల్లో చర్చలో పాల్గొంటారు. నడ్డా రాజ్యసభలో సభా నాయకుడిగా, రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో బీజేపీ ఉపనేతగా ఉన్నారు. ఈ చర్చలో తమ కీలక నేతలందరినీ చేర్చుకోవడం ద్వారా బీజేపీ రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నదనే సందేశాన్ని ఇవ్వాలనుకుంటోంది. అలాగే పార్లమెంటును సజావుగా నడపాలని, విపక్షాల ఆరోపణలకు సమాధానం చెప్పనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ప్రజల అభిప్రాయం తమకు అనుకూలంగా ఉండాలని బీజేపీ కోరుకుంటోంది.

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

'చూసి ముర్వాలె'

బుధవారం 11 -12-2024



## మంచు వార్ కంటిన్యూ.. ఇంటెలిజెన్స్ చీఫ్‌ను కలిసిన మంచు మనోజ్ దంపతులు



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 10:** టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ కొనసాగుతోంది. ఇప్పటికే మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా.. తాజా పరిణామాల నేపథ్యంలో మోహన్ బాబు ఇంటి దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ మేరకు పోలీస్ బందోబస్తు కొనసాగుతోంది.మంచు మనోజ్ భార్య మౌనికతో కలిసి ఇంటెలిజెన్స్ చీఫ్ కార్యాలయానికి వెళ్లాడు. ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డిని కలిసిన మనోజ్.. తన ఇంట్లో జరుగుతున్న పరిణామాల గురించి వివరించి.. తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశాడు. కాగా ఇప్పటికే మంచు విష్ణు-మంచు మనోజ్ బౌన్సర్ల మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో మనోజ్ బౌన్సర్లను విష్ణు బౌన్సర్లు ఇంటి నుంచి బయటకు పంపించారు.కాగా.... మనోజ్ నుంచి తనకు ప్రాణహాని ఉందని తెలియజేస్తూ రాచకొండ సీపీకి ఇప్పటికే మోహన్ బాబు లేఖ రాశారు. తనకు రక్షణ కల్పించాలని రాచకొండ సీపీని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మంచు మనోజ్ పహాడిషరీఫ్‌లో తనపై 10 మంది వ్యక్తులు దాడి చేశారని, విజయ్, కిరణ్ సీసీటీవీ ఫుటేజ్ తీసుకెళ్లారని.. తనకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో రక్షణ కల్పించాలని పోలీసులను కోరాడని తెలిసింది.



## నాగబాబుకు మంత్రి పదవి.. ఇంతకీ శాఖ ఏదంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 10:** నటుడు, నిర్మాత, జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు కు ఏపీ కేబినెట్‌లో చోటు దక్కింది. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్టు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంతకీ నాగబాబుకు ఏ శాఖను కేటాయిస్తారని సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

ప్రస్తుతం ఏపీ కేబినెట్‌లో 24 మంది మంత్రులున్నారు. ఏపీ అసెంబ్లీ స్థానాల ప్రకారం 25 మందిని మంత్రి వర్గంలోకి తీసుకునే వీలుంది. మిగిలిన ఆ ఒక్క మంత్రిపదవిని తాజాగా నాగబాబుతో భర్తీ చేయాలని నిర్ణయించారు. జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజ్ఞప్తి మేరకు నాగబాబును కేబినెట్‌లోకి తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం.

## రాం గోపాల్ వర్మకు భారీ ఊరట.. మూడు కేసుల్లో ముందస్తు బెయిల్




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 10:** టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. వర్మపై నమోదైన మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరైంది. వర్మపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఘటనలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే.. దీంతోపాటు సినిమా పోస్టర్లపై అనకాపల్లి, తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లలో వర్మ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.మద్దిపాడు పీఎస్‌లో నమోదైన కేసులో ఏపీ పోలీసులు పలు మార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ.. విచారణకు హాజరుకాని వర్మ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశాడు. ఇటీవలే ఈ కేసులో రాంగోపాల్ వర్మకు ఏపీలో హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆర్జీవీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన కోర్టు%ొా% ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## రొమాంటిక్ మూడ్‌లో టాలీవుడ్ బ్యూటీ.. కాజల్ అగర్వాల్ పిక్స్ కేక



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 10:** రొమాంటిక్‌గా ఫోటోలకు పోజులిచ్చింది కాజల్. ఈఫోటో చూస్తుంటే కాజల్ సూపర్ అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో... జాన్వీ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 10:** జాన్వీకపూర్‌కి బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో కూడా మంచి గుర్తింపు ఉంది. ఈ భామ తన నటన, లుక్స్‌తో అభిమానులను బాగా ఆకట్టుకుంటుంది





## హాటభిగా రుహాణి శర్మ.. బోల్డ్‌నెస్‌కు హ్యాట్సాఫ్ అనాల్సిందే..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 10:** తాజాగా తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన హీరోయిన్ రుహాణి శర్మ.. హాట్ హాట్ గా ఫోటో షూట్ చేసి నెట్టింట్లో వదిలింది. అవి చూసి నెటీజన్లు మీ బోల్డ్ నెస్ కు హ్యాట్సాఫ్ అంటున్నారు..

## అందాల అరబోతతో... మెఘా శుక్లా ఊచకోత..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 10:** బాలీవుడ్ నటి మేఘా శుక్లా తన అందచందాలతో ఆకట్టుకొంటుంది. తన యాక్టింగ్‌తో కాకుండా సోషల్ మీడియాలో ఫోటోషూట్‌తో అలజడి సృష్టిస్తుంది. తాజాగా ఆమె చేసిన ఫోటోషూట్ ఇండస్ట్రీని షేక్ చేస్తున్నది.

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.

**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com